# నానా సూన వితానం

(కవితా సంపుటి)



గరికిపాటి సూర్యనారాయణమూర్తి

(గరికిపాటి మాస్టారు)




డా॥ సి. నారాయణరెడ్డిగారిచే సత్కారం అందుకుంటున్న దృశ్యం



2012 ఏప్రిల్ 16వ తేదీన కాకినాడ, అంబేద్కర్ భవన్‌లో 'రంగస్థల పురస్కారం'
శ్రీ గొల్లపూడి మారుతీరావుగారు, జిల్లా కలెక్టర్ శ్రీమతి నీతూకుమారి ప్రసాద్‌గారిచే సన్మాన దృశ్యం

# నానా సూన వితానం

## (కవితా సంపుటి)

రచన :

ఆంధ్రరత్నం - నట ప్రజ్ఞ - కళాదిత్య

**గరికిపాటి సూర్యనారాయణమూర్తి**

(గరికిపాటి మాస్టారు)

**గరికిపాటి మాస్టారు**

64-4-12ఎ, ప్రతాప్‌నగర్, కాకినాడ - 4

96403 63324

కవితా సంపుటి :

**నానా సూన వితానం**

కవితా సంకలనం

రచన :

**గరికిపాటి సూర్యనారాయణమూర్తి**

(గరికిపాటి మాస్టారు)

ముద్రణ : **అక్టోబర్ 2012**

కాపీలు : **1000**

వెల : **30/-**

ప్రతులకు :

**గరికిపాటి మాస్టారు**

డోర్ నెం. 64-4-12ఎ, శేషమహల్, ప్రతాప్‌నగర్,
కాకినాడ - 533 004, తూ॥గో॥ జిల్లా.
సెల్ : 96403 63324

ముద్రణ :

**శ్రీలక్ష్మీగ్రాఫిక్స్, కాకినాడ.** సెల్ : 93916 16774

# ముందుమాట

మా మాతామహులు అంధులగుటచేత వారిని తీసుకుని ప్రతీ సాహిత్య సభలకు వెళ్ళడంచేత అచ్చటి సాహిత్య గోష్ఠులలో పాల్గొనడం - పండితుల చర్చా గోష్ఠులు వినడం వలన సాహిత్యాభిలాష నాలో మొలకెత్తింది. ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన తరువాత చిన్న చిన్న కవితలు వ్రాయడం మొదలుపెట్టాను. ఈనాటికి ప్రథమ కవితా సంపుటి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, పద్మభూషణ్ ఆచార్య సి. నారాయణరెడ్డిగారి అమృత హస్తాలమీదుగా నా సంపుటి **"నానాసూన వితానం"** ఆవిష్కరింప బడుతున్నందుకు చాల ఆనందంగా ఉంది.

శ్రీయుతులు ద్వానా శాస్త్రిగారు, ఎల్లూరి శివారెడ్డిగారు, వేలూరి రామకృష్ణారావుగారు, ఆచార్య కె. యాదగిరిగారు, రాళ్ళబండి కవితా ప్రసాద్‌గార్లు శుభాకాంక్షలు తెలిపినందుకు వారికి నా అభివందనములు తెలుపుకొంటున్నాను.

ఈ నా కవితా సంపుటి స్వీకర్త శ్రీమతి రాయవరపు సత్యభామగారు ముందుకొచ్చి సంపుటి అచ్చవడానికి ఆర్థిక సహాయం అందించారు. వారికి సర్వదా కృతజ్ఞుడను. అలాగే నా శిష్యుడు ప్రముఖ పారిశ్రామికవేత్త చి॥ పి.వి.వి. దుర్గాప్రసాద్ కూడా ఆర్థికంగా ప్రోత్సహించినందుకు శుభాసీస్సులందిస్తున్నాను.

మా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం పూర్తిగా వుండడంచేతనే నేను ఈ బృహత్కార్యం చేయగలుగుతున్నాను. ఇంకనూ నన్ను ప్రోత్సహించిన మిత్రబృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ కవితా సంకలనాన్ని సకాలంలో అందంగా ముద్రించిన శ్రీలక్ష్మి గ్రాఫిక్స్, కాకినాడ వారికి కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

ది. 27-10-2012

**(గరికిపాటి మాస్టారు)**

# రాయవరపు సత్యభామ సేవా సంఘం

**రిజిష్టర్డ్ నెం. 186/2011** **కాకినాడ**, తూర్పుగోదావరి జిల్లా.

ఎదుటివారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. సేవచేయడానికి హద్దు ఉండదు. ప్రతి మనిషిలోను ఎదుటివారికి సహాయపడాలనే ఉద్దేశ్యం ఉంటుంది. అది అన్నివేళలా సాధ్యం కాకపోవచ్చు. కాని వీలున్నప్పుడు వివిధ సేవాసంస్థలు నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. **శ్రీమతి రాయవరపు సత్యభామ**గారు 1971లో కందాల సుబ్బారావు, రామలక్ష్మి దంపతులకు జన్మించారు. ఎమ్.ఎ. చేసారు. చదువు కొనసాగిస్తూనే శ్రీ రాయవరపు సుబ్బారావుగార్ని వివాహమాడారు. **శ్రీమతి రాయవరపు సత్యభామ** అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఆమె ఎటువంటి స్వార్థంలేకుండా పనిచేస్తూ ఉంటారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఆమెను ఆదర్శంగా తీసుకోవాలనే ఉద్దేశ్యంతో **రాయవరపు సత్యభామ సేవా సంఘం** ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సేవా సంఘం 2011 ఏప్రిల్ 5వ తేది ఉగాదినాదు ప్రముఖ బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీ పైడా కృష్ణమోహన్ గారి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. అదే రోజున 11 మంది పేద గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించారు. తదుపరి సంఘం నిర్వహించే కార్యక్రమాల ద్వారా అందరి హృదయాలలోను శాశ్వతంగా ఉండాలనేది ఆమె కోరిక. నిస్వార్థంగా చేయదలచిన ఈ కార్యక్రమాలు అందరికి ఆదర్శంగా ఉండేలా కృషిచేస్తున్నారు. మంచి కార్యక్రమాలకు సేవ చేయాలనే తలంపు ఉన్న మనిషి **శ్రీమతి రాయవరపు సత్యభామ**గారు.



ఈ మధ్యకాలంలో అనేక పదవులు ఆమె అలంకరించారు.

ఉపాధ్యక్షురాలు : సంస్కార భారతి, కాకినాడ

వ్యవస్థాపకురాలు : రాయవరపు సత్యభామ సేవాసంఘం

అధ్యక్షురాలు : వేద విజ్ఞాన ప్రతిష్ఠానమ్ కార్యక్రమం మహిళా విభాగం

జనరల్ సెక్రటరి : తూ.గో.జిల్లా వినియోగదారుల రక్షణ సమితి

జనరల్ సెక్రటరి : తూ.గో.జిల్లా హిందూ, ముస్లిం, క్రైస్తవ సమాఖ్య

ప్రెసిడెంట్ : తూ.గో.జిల్లా చిల్డ్రన్స్ వెల్ఫేర్ క్లబ్

★ **"2011 స్టేట్ బెస్ట్ సిటిజన్ అవార్డు"** ను వైజాగ్‌లో జనవరి 13న స్వీకరించడం జరిగింది.

★ ఘంటసాల నేషనల్ ఆర్ట్స్ అకాడమీ వారి **"ప్రతిభ అవార్డు"** మార్చి 21న తిరుపతిలో స్వీకరించడం జరిగింది.

★ మదరిండియా ఇంటర్‌నేషనల్‌వారి **"మదరిండియా ఎచీవ్‌మెంట్ అవార్డు** స్వీకరించడం జరిగింది.

★ 2012 సం॥ **డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి జాతీయ పురస్కారం** అందుకున్నారు.

★ 2012 ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రివర్యులు శ్రీ పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి. మొ॥వారి సమక్షంలో **బెస్ట్ సర్వీస్ అవార్డు** అందుకున్నారు.

అతి తక్కువ కాలంలో ఎంతో మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించి అందరి మన్ననలు పొందుతున్న ఏకైక మహిళా నాయకురాలు **శ్రీమతి రాయవరపు సత్యభామ**. ఒక ప్రక్క రాజకీయ రంగంలో కొనసాగుతూ కళలపట్ల ఉన్న ఆసక్తితో కళాకారులను ప్రోత్సహించి, వారికి అన్నివిధాలా సహాయపడుతూ సూర్యకళామందిర్‌లో ఏ కార్యక్రమం జరిగినా తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ఘంటసాల గానలహరి నిర్వహిస్తూ **"కళా కల్పవల్లి"** అనిపించుకున్నారు. రాష్ట్ర చరిత్రలోనే ప్రప్రథమంగా సెప్టెంబర్ 3 నుండి 9 వరకు సూర్యకళామందిరంలో గానగంధర్వ **ఘంటసాల సప్తస్వర సప్తాహం** నిర్వహించి అందరి మన్ననలు పొందారు.

## రాయవరపు సత్యభామ సేవాసంఘం నిర్వహించే కార్యక్రమాలు :

★ పులిమేరులో ఉన్న శాంతివర్ధన వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో ఎయిడ్స్ బారిన పడి, తల్లిదండ్రులు లేక బాధపడుతున్న అనాథ పిల్లలను దత్తత తీసుకున్నారు.

★ కాకినాడలో ఉన్న కొంత మంది పేద కళాకారులకు ప్రతినెలా 200 రూపాయలు అందజేస్తున్నారు.

★ ప్రతి నెలా రెండవ శనివారం సంఘం తరపున ఒక సేవా కార్యక్రమం నిర్వహించబడును. అంతే కాకుండా జనవరి 26, ఆగష్టు 15, అక్టోబర్ 2, నవంబర్ 14 మరియు పలు సందర్భాలలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నాయి.

★ అనాథ బాలుర మరియు బాలికలకు దుస్తులు మరియు పుస్తకాలు పంపిణీ, పేద వృద్ధులకు, వృద్ధ మహిళలకు తగు సహాయం అందించడం, వికలాంగులకు కృత్రిమ పరికరాలు అందించడం, రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేయడం మొ॥ కార్యక్రమాలు **"రాయవరపు సత్యభామ సేవా సంఘం"** పేరుమీద జరుగుతున్నాయి.

★ పేద కళాకారులు బాబ్జి, ఇంద్రపాలెం గ్రామానికి చెందిన మానసిక వికలాంగ బాలికకు నెలనెలా 1000/- రూపాయలు సహాయాన్ని అందించడం జరుగుతుంది. హెచ్.ఐ.వి. ఇన్‌ఫెక్టెడ్ అను సంస్థకు నెలకు రూ. 3,500/- ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది.

**జ్ఞానపీఠ అవార్డు గ్రహీత**
**డాక్టర్ సి. నారాయణరెడ్డి** ఎక్స్ ఎం.పి.
ఎం.ఏ., పిహెచ్‌డి., డి.లిట్.
అధ్యక్షులు
**ఆంధ్ర సారస్వత పరిషత్తు**
తిలక్ రోడ్, హైదరాబాద్ – 500 001.
ఫోన్ : (ఆ) 24753724

రెసిడెన్స్ : ప్లాట్ నెం. 48
ఫిలింనగర్ కాలనీ, జూబ్లీహిల్స్
హైదరాబాద్ : 500 034
ఫోన్ : 23548451

# అభినందనలు

గరికిపాటి మాస్టారుగా కాకినాడ ప్రాంతంలో ప్రసిద్ధులైన గరికిపాటి సూర్యనారాయణమూర్తిగారు రచించిన కవితా సంపుటి ఈ 'నానా సూన వితానం'.

ఈ సంపుటిలో ఉన్నవన్నీ కవితలే. కొన్ని గేయాలు, కొన్ని వచన కవితలు.

సూర్యనారాయణమూర్తిగారి కవితా కమనీయతకు ఉదాహరణ యోగ్యంగా వున్న నాల్గు పంక్తులు ఇక్కడ పొందుపరుస్తున్నాను.

**"చిగురించిన మావి కొమ్మకు**
**చిన్నారి కోకిలమ్మ సాక్ష్యం**
**వర్షించు స్వాతి చినుకుకు**
**మెరిసే ముత్యం సాక్ష్యం"**

మూర్తిగారి కవితాత్మక భావుకతకు ఈ నాల్గు పంక్తులు చాలు. సూర్యనారాయణ మూర్తిగారి కవితా ప్రతిభ ఇతోధికంగా పరిఢవిల్లాలని ఆకాంక్షిస్తూ... వారికి నా హార్దికాభినందనలు తెలుపుతున్నాను.

**తేది : 28-9-2012**
**హైదరాబాద్.**

**(డా॥ సి. నారాయణ రెడ్డి)**

**డా॥ ద్వానా. శాస్త్రి,** ఎం.ఏ., ఎం.ఫిల్., పి.హెచ్‌డి., డి.ఎల్.,
(సాహిత్య సవ్యసాచి, విమర్శకరత్న, సమీక్షక సవ్యసాచి)
రీడర్, తెలుగు శాఖ (రిటైర్డ్)
ఎస్.కె.బి.ఆర్. కళాశాల, అమలాపురం (తూ.గో.జిల్లా)
సంచారవాణి : **98492 93376**

# నాలుగు మాటలు

గరికిపాటి 'మాస్టారు' గా ఎంతో మందిని శిష్యులలో 'స్టార్స్'ను తయారుచేశారు. ఆయన చలవ వల్ల చాలామంది కవులయ్యారు. ఇప్పుడు తానూ 'కవి' గా వచ్చారు. ఇది వారి తొలి కవితా సంపుటి. మాతామహుల వారసత్వం వల్ల కవిత్వం రాస్తూ నటనలో రాణిస్తూ తన హృదయాన్ని ఆవిష్కరించే **"నానా సూన వితానం"** వెలువరించారు. ముక్కుమీద రాయబడిన పద్యంలోదే ఈ సంపుటి శీర్షిక. ఇందులో గేయాలు, వచన కవితలు, కీర్తనలు వంటివి వున్నాయి. వచన కవితల్లో గరికిపాటి వారి సామాజిక దృక్పథం కనిపిస్తుంది. ఈ దోపిడీ సమాజంపై, ఈ కుహనా పరిపాలకులపై కన్నెఱ్ఱజెయ్యటం కనిపిస్తుంది.

**"అందరిముందు గెలవాలిరా" అన్న నీ ముందు**
**మరుగుజ్జునై ఓడిపోయాను**
**అమ్మా, నన్ను క్షమించగలవా"**

అన్న కవిత ఆర్ద్రతను కలిగించి పాఠకుల్ని ఆత్మపరిశీలనవైపు మళ్ళిస్తుంది. 'మట్టికణం', 'ముడుచుకున్న రెక్కలు విప్పండి' వంటి మంచి కవితలున్నాయి. తూర్పుగోదావరి జిల్లా వైభవాన్ని ఓ కవితలో కళ్ళకి కట్టించారు. జాషువా పై రాసిన కవిత అతని వ్యక్తిత్వాన్ని వెల్లడిస్తుంది. మరింత అభ్యాసం చేసి కవిగా నిలదొక్కుకోవాలని ఆశిస్తున్నాను.

**ఆచార్య యెల్లూరి శివారెడ్డి**
ఉపాధ్యక్షులు
శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయము, నాంపల్లి, హైదరాబాద్.

## భావ స్పందన

ఈ నానా సూన వితానం సువాసనలు వెదజల్లే పుష్పగుచ్ఛం. ఇందులో కలువ రేకుల్లాంటి సుకుమార భావాలున్నాయి. మొగలి రేకుల్లాంటి పదునైన అభిప్రాయాలున్నాయి. భక్తి, రక్తి, ముక్తి – ఈ మూడింటి సమ్మేళనం ఈ కవితా సంపుటి.

గరికపాటి సూర్యనారాయణమూర్తిగారు అనేక బిరుదాంకితులు. సందర్భోచితంగా ఈ కవితలు రచించారు. 'ప్రకృతి చిత్రం' కవితలోని ఈ పంక్తులు రమణీయతకు ఉదాహరణలు.

**"చుక్కల చీరను గట్టి**
**జాబిలి తిలకం దిద్ది**
**కులుకుతు వచ్చెను యామిని కాంత**
**ఇది ప్రకృతి చిత్రపు వింత"**

మానవత గురించి మథనపడ్డారు. మనిషి గుండె లోతుల్లోన మనసు బండబారింది అని ఈ కవి ఆవేదన చెందారు. కవిత్వానికి కావలసింది స్పందన. అది ఈ సంపుటిలో పుష్కలంగా ఉంది.

శ్రీ గరికపాటి సూర్యనారాయణమూర్తిగారికి హార్దికాభినందనలు.

**తేది : 5-10-2012**

**(యెల్లూరి శివారెడ్డి)**

**ఆచార్య కె. యాదగిరి,** ఎం.ఏ., పి.హెచ్‌డి.,
సంచాలకులు

గ్రామ్స్ : 'తెలుగు'
✆ Off : +91 40 23225215
+91 40 23225359

**తెలుగు అకాడమి**
3-5-895, హిమాయత్‌నగర్,
హైదరాబాదు-500 029, ఆంధ్రప్రదేశ్

## అభినందన

శ్రీ గరికిపాటి సూర్యనారాయణమూర్తి మంచి పండితవంశంలో జన్మించారు. వారి జన్మస్థలం పిఠాపురం. అది ఎందరో మహాకవులకు జన్మనిచ్చిన ప్రదేశం. అందువల్లనేమో వీరికి కూడా ఆ కవితా సంస్కారం ఒంటబట్టింది. కవిగా ఆయన పొందిన ఆవేదనలు సంఘర్షణలు ఈ కవితా సంకలనంలో నానాసూనములై విప్పారినవి. ఇందులోని ఒకొక్క కవితా ఖండిక ఒకొక్క భావ సంఘర్షణకు నిదర్శనం. అందుకు ఒక మంచి ఉదాహరణ...

**దేశంలో యిప్పుడు ఎక్కడ పాదంమోపినా...**
**భూమి మండుతోంది.**
**ఎక్కడ అడుగుపెట్టినా భయం భూతం వెంటాడుతుంది.**
**దేశంలో మనుషులు పగలు అతికించుకున్న దృశ్యాల్ని...**
**రాత్రి స్వప్నాల్లో రీళ్ళుగా చుట్టుకుంటూ ఉలిక్కిపడి నిద్ర లేస్తున్నారు.**
**నిద్రలేవగానే నిరాశా దుప్పట్ని కప్పుకుని...**
**బిక్కు బిక్కుమంటూ చూస్తున్నారు. ('కింకర్తవ్యం'లో)**

ఈ వచన కవితా పంక్తులు కవిలోని అంతర్వేదనను వెల్లడిస్తున్నాయి. రైతుల కన్నీటి నది ఈనాడు దేశంలో జీవనదిగా ప్రవహిస్తున్నదని చెప్పడం ఈ కవియొక్క సామాజిక దర్శనానికి నిదర్శనం.

ఇలాంటి ఉదాహరణలు మరింకెన్నో ఈ కవితా సంకలనంలో మనకు దర్శనమిస్తాయి. ఇంతమంచి కవితల్ని లోకానికి అందించిన కవి గరికపాటి సూర్యనారాయణమూర్తిగారికి హృదయపూర్వక అభినందనలు.

సహృదయులైన పాఠకులు ఇందలి నానా సూనవితాన వాసనల్ని గ్రోలి పరవశులు కాకుండా చైతన్యవంతులు అవుతారని ఆశిస్తూ...

భవదీయుడు

తేది : 12-10-2012
హైద్రాబాద్

**ఆచార్య కె. యాదగిరి** 12/10/12

**డా॥ ఆర్.వి. ప్రసాదరాజు,** పిహెచ్.డి.
(రాళ్ళబండి కవితా ప్రసాద్)
సంచాలకులు

**సాంస్కృతిక శాఖ**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్ - 500 004.
ఫోన్ : 040-23212832, 23242482
మొబైల్ : 8008301165
ఫ్యాక్స్ : 040-23212832

# నానా గాన వితానం...

'నానా సూన వితానం'... ఈ కవితా సంపుటి పేరులోనే సంప్రదాయం పరిమళిస్తుంది. ఐదు వందల ఏళ్ళనాటి పద్య సరాగం ధ్వనిస్తోంది. వసు చరిత్ర మెరుస్తోంది. కవికి సమాజంపట్ల ప్రేమ ఉంటుంది. ప్రేమ ఉన్న దగ్గరే బాధ, క్రోధం ఉంటుంది. ప్రేమించనివారికి క్రోధం ఉండదు. కానీ కవి అలాకాదు. సమాజాన్ని, ప్రకృతిని, కాలాన్ని ప్రేమిస్తాడు. అందుకే ఆర్తితో బాధతో సంచలిస్తాడు. ఆ సంచలనమే కవిత్వం.

శ్రీ గరికిపాటి సూర్యనారాయణమూర్తిగారు స్వచ్ఛమైన కవి. అందుకే ఆర్తిమంతమైన కవిత్వం రాశారు. సుమారు 30కి పైగా ఉన్న ఈ కవితా గీతాలనిండా చాలా బాధ్యతాయుతమైన బాధ ఉంది. మనని కదిలిస్తుంది. తెలుగువారి జానపద కళారూపం 'గరగలు'. దాన్ని జానపద మాండలికంలోనే చక్కగా గేయంలా రాశారు. ఇది తెలుగు వారంతా సంతోషించే విధానం. ఇలాగే తప్పెటగుళ్ళు, ఒగ్గుడోళ్ళు, కోలాటం... వంటి పాటలు ఎన్నో రావాలి. శ్రీ గరికిపాటివారు ఆ ప్రయత్నం చెయ్యాలని నా కోరిక.

అలాగే 'గురుపాదాభివందనం' ఒక మంచి గేయం. ఈ గేయంలో

**'చదువు – సంస్కారం చదువులమ్మ నేత్రాలు**
**మా బడి తోటలో వికసించిన కుసుమాలు'**

అనే పదాలు కవితాత్మకాలు – భావస్ఫోరకాలు.

'ప్రకృతి చిత్రం' భావకవితలో శ్రీ గరికిపాటి మాస్టారు ప్రకృతిలో మమైక్యమయ్యారు. చిన్ని చిన్ని పదాల్లో చిత్రం కట్టించారు.

శ్రీ గరికిపాటివారూ! కవిత్వం ఒక వరం. అది హృదయంలో ఎగసిపడే భాస్వరం. నిరంతరం కవిగా బ్రతుకుతూ ఉండడమే ఋషిత్వం. అప్పుడు సృష్టించేదే కవిత్వం.

భద్రంతే...

తేది : 16-10-2012
హైద్రాబాద్

**(డా॥ రాళ్ళబండి కవితా ప్రసాద్)**

**కళాశారద సాహితీ సాంస్కృతిక సంస్థ**
**(లలితకళా సాహితీ ఆరామం) రి.నెం. 294/2011**
గాంధీనగర్, హైదరాబాద్.

**వేలూరి రామకృష్ణారావు**
స్థాపక అధ్యక్షులు

సెల్ : 92465 77844
93967 27844

శ్రీరస్తు　　శుభమస్తు　　అవిఘ్నమస్తు

# కళాశారద శుభాభినందనలు

గౌరవనీయులు శ్రీ గరికిపాటి సూర్యనారాయణమూర్తిగారు గరికిపాటి మాష్టారుగా వ్యవహారిక నామముతో పిలువబడుతూ, కాకినాడ పట్టణ ప్రజలకే కాక, తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని సాంస్కృతిక, కళారంగాల వారికి బహు పరిచయస్తులు.

వృత్తిరీత్యా తెలుగుభాషా పండితులుగా, 34 సంవత్సరములపాటు, కాకినాడ పట్టణములో మీరు నెఱపిన విద్య ఎందరినో ప్రముఖులుగా ఈనాడు నిలబెట్టింది.

ప్రవృత్తి రీత్యా మీరు కాకినాడ పట్టణములోని ది ఎంగ్మెన్స్ హాపీక్లబ్‌లో మెంబరుగా చేరి, రాష్ట్రం మొత్తం 800 నాటకాలలో నటించి, 2009 సం॥రం రాష్ట్ర ప్రభుత్వమువారు నిర్వహించే నందినాటకోత్సవాలలో నంది అవార్డును సొంతం చేసుకొని, అనేకమంది పుర ప్రముఖులచే "ఆంధ్రరత్నం", "నటప్రజ్ఞ", "కళాదిత్య" వంటి బిరుదులు పొందియున్నారు.

మీరు నటనారంగంలోనే కాక, కవిత్వరంగంలో 1960 సం॥ నుండి చొరపడి, మీ కలం బలం నిరూపిస్తూ, అనేక కవి సమ్మేళనాలలో పాల్గొనడం, బహుమతులు పొందడం జరిగింది. మీరు బహుముఖ ప్రజ్ఞాధురీణులనటం ఎంతమాత్రం అతిశయోక్తి కాదు.

అయితే తొలిసారిగా మీరు మీ కవితలతో "నానా సూన వితానం" అను కవితా సంకలనం, మీ కలం నుండి వెలువరిస్తూ, దానిని ఒక పుస్తక రూపంలో మలిచి, దాని ఆవిష్కరణను హైదరాబాదులోని మా కళాశారద సాహితీ సాంస్కృతిక సంస్థ ద్వారా, "జ్ఞానపీఠ" అవార్డు గ్రహీతలు, "పద్మభూషణ్" ఆచార్య సి. నారాయణరెడ్డిగారి సువర్ణ హస్తాలమీదుగా జరగాలని మీరు అభిలషించడం నిజంగా మా సంస్థ అదృష్టంగా భావిస్తున్నాము. అందుకు మీకు సర్వదా కృతజ్ఞులము.

సహజంగానే పండిత వంశీయులైన మీకు, ఆ కళామతల్లి... వాగ్దేవి..జ్ఞాన సరస్వతి దేవి కటాక్షం ఎల్లవేళలా వుండాలని, ఆమె కటాక్షంతో, మీ కలం నుండి అనేక శతకాలు, కవితా సంకలనాలు, నవలలు వంటివి కూడా వెలువడాలని, అందుకు మీకు ఆ పరమేశ్వరుడు ఆయుః ఆరోగ్యభాగ్యాలు ప్రసాదిస్తూ, మిమ్మల్ని ముందుకు నడిపించాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటూ, మీకు మరొకసారి మా కళాశారద సాహితీ సాంస్కృతిక సంస్థ తరపున శుభాభినందనలు తెలియచేసుకుంటున్నాము.

శుభం భుయాత్

మీ పుత్ర సమానుడు

**తేది : 5-10-2012**
**స్థలం : హైదరాబాద్.**

(వేలూరి రామకృష్ణారావు)

